
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
05 జూన్2024
సంపుటి : 02
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# జయహో చంద్రన్న




- టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు
- వైకాపాకు ప్రతిపక్ష మోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
- ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
- రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
- 21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
- పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
- 9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
- ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు

తరంగాలు-అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్దం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు టిడిపి 135 సీట్లను గెల్చింది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 8 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి

-మిగతా 2 లో




## తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల


### జూన్ 12న ఫలితాలు విడుదల

హైదరాబాద్,
తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను

-మిగతా 2 లో

## తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

- అందుకోని డబుల్ డిజిట్ టార్గెట్..
- 14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం
- 8సీట్లతో సరిపెట్టుకోనున్న హస్తం
- కాంగ్రెస్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్
- తన సీటును దక్కించుకున్న ఎంఐఎం
- మాధవీలతపై అసదుద్దీన్ ఘన విజయం..
- వరుసగా 5సార్లు గెలిచిన రికార్డు
- లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం
- సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝులక్
- గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ



తరంగాలు-హైదరాబాద్,

తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో

-మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

- టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు
- వైకాపాకు ప్రతిపక్ష మోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
- ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
- రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
- 21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
- పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
- 9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
- ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు

తరంగాలు-న్యూఢిల్లీ

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా

-మిగతా 2 లో




## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్

తరంగాలు-హైదరాబాద్,

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీ గెలిచినా సాధారణ మెజారిటీ వస్తుందని అంతా భావించగా.. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్

-మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

- అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం
- విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్,
లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన

-మిగతా 2 లో

## బిజెపికి ఎదురు దెబ్బ.. ప్రజా తీర్పుపై సిపిఎం



తరంగాలు-న్యూఢిల్లీ

18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపికి పెద్ద ఎదురు దెబ్బ అని సిపిఎం పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. గత రెండు ఎన్నికల్లోనూ లోక్‌సభలో వచ్చిన మెజారిటీ ఈసారి తుడిచిపెట్టుకుపోయిందని పేర్కొంది. ఈ ఎన్నికల్లో 400సీట్లు గెలుస్తామని పదే పదే ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ చుట్టూ నిర్మించిన అజేయుడనే ఇమేజికి ఇది గట్టి ఎదురు దెబ్బ అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. ప్రతిపక్షాలపై దాడులు, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం

-మిగతా 2 లో

## ప్రజలు ఎవరికీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు

- మేము మోడీతో పాటు...వ్యవస్థలతోనూ పోరాడం
- ప్రజలు మాకు అండగా నిలిచి ఓటేశారు
- కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్య

తరంగాలు-న్యూఢిల్లీ,

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు మోదీని ఓడించారని తేల్చి చెప్పారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని అన్నారు. మోదీ, అమిత్‌షాలు వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నిల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారని సెటైర్లు

-మిగతా 2 లో



తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

(మొదటి తరువాయి)

కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు.కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షలో పేపర్-1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్-2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతున్నందున.. తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ, అభివృద్ధి పథం వైపు సాగుదాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## ప్రజలు ఎవరికీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు

(మొదటి తరువాయి)

వేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేసినట్టు స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఐకమత్యంతో పని చేసిందని వెల్లడించారు. బీజేపీతో పాటు ఎన్నో సంస్థలతో పోరాడామని రాహుల్ వివరించారు. ఈ ఎన్నికల్లో మేం పోరాడింది కేవలం బీజేపీతోనే కాదు. ఎన్నో సంస్థలతో పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ దేశ వ్యవస్థతో పోరాటం చేశాం. సీబీఐ,ఈడీ దర్యాప్తు సంస్థలతోనూ పోరాటం చేశాం. ఈ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తమ గుప్పిట్లో పెట్టుకుని ఆడించారు. దేశ ప్రజలు మోదీని ఓడించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు' బీజేపీ అహంకారంతో రాజ్యాంగ వ్యవస్థను దెబ్బతీసింది. దేశానికి ఇండియా కూటమి కొత్త విజన్ ఇచ్చిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతలు పార్టీలను విడదీసి సీఎంలను జైలులో పెట్టారని విమర్శించారు. మోదీ,అదానీల మధ్య ఉన్నది అవినీతి బంధం అని ఆరోపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈడి,సీఐడీలను సొంత ప్రయోజనాలకు బీజేపీ వాడుకుందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడ్డారని అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేశారన్న రాహుల్ వారందరికీ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీతో పాటు అనేక సంస్థలతో పోరాడామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లి కార్జున ఖర్గేఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పోరాటం బవిష్యత్తు లో కూడా కొనసాగుతుందని తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్ర పార్టీకి ఎంతో ఉపయోగపడిందని అన్నారు. తమతో కలిసి నడిచిన అన్ని పార్టీలకు అభినందనలు అని అన్నారు. ఐక్యమత్యంతో మంచి ఫలితాలను సాధించామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీకి ÷-పష్టమైన మెజారిటీ రాలేదని ..ఇది మోదీ పరాజయం అని విమర్శించారు. మీడియా సామవేశంలో సోనియా, జైరామ్ రమేశ్ కూడా పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

(మొదటి తరువాయి)

విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

## బిజెపికి ఎదురు దెబ్బ.. ప్రజా తీర్పుపై సిపిఎం

(మొదటి తరువాయి)

చేయడం, ధన బలాన్ని విచ్చలవిడిగా ఉపయోగించిన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ నిరంకుశ దాడులకు దీటుగా ఎదురొడ్డి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కుల పరిరక్షణ కోసం దృఢంగా నిలిచిన ప్రజలకు పొలిట్‌బ్యూరో అభినందనలు తెలియచేసింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయరంగ దుస్థితి, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడులు వంటి అంశాలను చేపడుతూ ఇండియా బ్లాక్ విశ్వసనీయమైన రీతిలో ప్రచారం నిర్వహించింది. మోడీ, బిజెపి సాగిస్తున్న మతోన్మాద విషపూరిత ప్రచారాన్ని గణనీయంగా అడ్డుకోగలిగింది. అందరికీ సమాన అవకాశాలు వుండేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకున్నట్లైతే ఈ ఫలితాలు బిజెపికి, ఎన్‌డిఎకి మరింత ప్రతికూలంగా వుండేవని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

# జయహెూ చంద్రన్న

(మొదటి తరువాయి)

స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా 11 సీట్లకే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు. నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించింది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. . వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

(మొదటి తరువాయి)

గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్.దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ,పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హెూరా హెూరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరఫున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తే శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరఫున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవి లత పోటీ చేశారు. చివరి వరకు హెూరా హెూరీగా సాగిన పోరులో మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీంతో వరుసగా ఐదు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నాయకుడిగా రికార్డు సృష్టించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

(మొదటి తరువాయి)

అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజికి ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్ల అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది.


## మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు నాయకులు





**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గం నాయకులు మోటకొండూరు మండల అధ్యక్షులు కల్మషం లేని నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులు మడమ తిప్పని నైజం వైఎస్సార్ ఫౌండేషన్ అధినేత యేల్లెంల సంజీవ రెడ్డికి వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎలినినేటి జంగా రెడ్డి ఎంపిటిసి బుగ్గ శ్రీశైలం మోటకొండూరు టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగ్గ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అంబాల వేణు వార్డు సభ్యులు జల్తర్ రాజు మైనార్టీ సెల్ మండల్ నాయకులు ఎండీ మంజూరు సోషల్ మీడియా కన్వీనర్ ఏకు సంతోష్ రెడ్డి శేఖర్ రెడ్డి గంగరాజు కార్తీక్ ఎస్కే ఖాజా తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్





**-23వ వార్డు 86వ బూత్ లో చామలకు 486 ఓట్ల మెజార్టీ తెచ్చిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యునిగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ కలిసి సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో 23వ వార్డు 86వ బూత్ లో మొత్తం 847 ఓట్లు పోల్ అయితే కాంగ్రెస్ పార్టీకి 486 ఓట్లు మెజార్టీ ఇచ్చిన 23వ వార్డు ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఇందిరానగర్ అడ్డ కాంగ్రెస్ గడ్డగా గత అసెంబ్లీ ఎన్నికలలో కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కూడా ఇదే బూతు నుండి పట్టణంలో ఎక్కువ మెజార్టీ ఓట్లు ఇవ్వడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున మాకు సహకరిస్తున్న వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు అభివృద్ధి దిశగానే పనిచేస్తూ వార్డులో పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని రేషన్ కార్డు లేని కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేపిస్తామని ఆసరా పెన్షన్లు కూడా ఇపిస్తామని ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఖాళీ స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం చేపిస్తామని వార్డులోని కొన్ని గల్లిలలో సిసి రోడ్లు మురికి కాల్వల నిర్మాణం చేపిస్తామని బీసీ కమ్యూనిటీ హాల్ ను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద మెజార్టీ ఓట్లు వేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వార్డు ప్రజలు మాకు ఎల్లప్పుడూ ఇదే విధంగా మీ ఆదర అభిమానాలు ఉండాలని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి పనిచేస్తామని అన్నారు.

# మృతుడు ఉప్పల సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ళ గ్రామంలో ఉప్పల సాలయ్య 95 సంవత్సరాలు మృతి చెందిన సందర్భంలో మంగళవారం రోజు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాలయ్య కుమారులు ఉప్పల ముత్యాలుకి వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని కల్పించారు. తెలంగాణ భూ పోరాటంలో సిపిఐ పార్టీకి సాలయ్య సహకారం అందించే వారని గుర్తు చేశారు. వారి కుమారుడు ఉప్పల ముత్యాలు జిల్లా కార్యవర్గ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేయుచున్నారు. కుమారులు కుటుంబ సభ్యులు అంకితభావంతో పార్టీలో కొనసాగుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలగొని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడచంద్రయ్య, ఏషాల అశోక్,కల్లెం కృష్ణ,పాసి కంతి లక్ష్మీ నరసయ్య,సిపిఐ మండల కార్యదర్శులు జల్డి రాములు, అన్నపు వెంకటేష్, అన్నెమైన వెంకటేష్, మారుపాక వెంకటేష్, బబ్బూరి శ్రీధర్,సాలిగంజి వీరాస్వామి,ఎల్లంకి మహేష్, పుట్ట రమేష్ ,ఉప్పుల శాంతి కుమార్, గుర్రం రాజమణి,సూరారం జానీ, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మరి పెల్లి రాములు, భాష బోయిన సర్వేయ్య సోమనబోయిన నరసయ్య పాల్గొన్నారు.

## భువనగిరిలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల గెలుపు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 2,22,170 ఓట్ల మెజారిటీతో చామల విజయం సాధించారు. కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాల్లో మునిగిపోయారు.

## ఎల్లంల సంజీవరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు(ఎం)తాజా మాజీ సర్పంచ్ నగేష్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రమైన ఆత్మకూరు గ్రామ పంచాయతీకి వాటర్ ఫిల్టర్ మరియు వాటర్ కార్డులను అందించిన దాత మూటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల కాంగ్రెసు నాయకులు జన్నాయికోడె నగేష్ మరియు కాంగ్రెసు పార్టీ నాయకులు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు





**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయి పల్లి గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలను నీడ్స్ మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలను మూత్రశాలలు ఆట స్థలాన్ని మంచినీటి సదుపాయాన్ని కరెంట్ ఫిట్టింగ్ పనులు దగ్గరుండి చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరే రమేష్ యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్లలో పవన్ కళ్యాణ్ అభిమాన శ్రేణుల సంబరాలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక విజయం,సాధించినందుకు పవన్ కళ్యాణ్ అభిమానులు పులిగిల్ల గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జన సైనికులంతా కలిసి,టపాకాయలు పేలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవ సంబరాలను మంగళవారం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం కార్యకర్తలు వేముల శేఖర్, వడ్డెమాను గణేష్, వడ్లకొండ అనిల్,మేకల దుర్గాప్రసాద్ వేముల జ్యోతిబాస్, మారబోయిన కరుణాకర్,వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆర్,ఆర్,ఆర్ ఘనవిజయం

**-ఊహించని 4,62,011 లక్షల భారీ మెజారిటీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** లోకసభ సాధారణ ఎన్నికల్లో ఖమ్మం లోకసభ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా గెలిచిన రామసహాయం రఘురాం రెడ్డి కి ఎన్నిక సర్టిఫికెట్ ను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ జనసేన గెలుపు పట్ల హర్షం



**తరంగాలు-భువనగిరి కలెక్టరేట్** భువనగిరిలో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా భువనగిరిలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో కలసి మిఠాయిలు పంచి పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్,

## ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు గాను ఆత్మకూరు(ఎం) లో టిడిపి సంబరాలు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి పార్టీ భారీ విజయం సాధించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి దయానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందించిన రిటర్నింగ్ అధికారి




**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,తదితరులు ఉన్నారు.

## ఎంపి ఎలక్షన్ లో పాలకుర్తి 56883 ఓట్ల మేజరిటి ఇచ్చాం.

-పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటాం
-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ..




**తరంగాలు న్యూస్ తొర్రూరు**
పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కడియం కావ్య గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.. తెలుపుతూ ఎంపీ ఎలక్షన్ లో పాలకుర్తి ప్రజలు 56883 ఓట్ల మెజారిటీ ఇచ్చినందుకు పాలకుర్తి ప్రజలకి ఋణపడి ఉంటాను అని అన్నారు. ఈ సందర్భంగా బాణసంచా కలిచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మరియు మహిళ నాయకులు, కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాడ్యుయేట్ ఉప ఎమ్మెల్సీ గెలుపు ఎవరిదో



**మహబూబాబాద్ -తరంగాలు న్యూస్ నల్లగొండ ప్రతినిధి**
నల్లగొండ- వరంగల్- ఖమ్మం ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పల పల్లి వేర్ హౌసింగ్ గోడౌన్స్ లో ఏర్పాటు చేశారు మొదటి రౌండ్లో బండిల్స్ కట్ట కడతారు రెండవ రౌండ్లో చెల్లుబాటు అయిన చెల్లుబాటు కానీ ఓట్లను వేరు చేస్తారు చెల్లుబాటు అయిన ఓట్లలో సగం కంటే ఎక్కువ ఓట్లు ఎవరికి వస్తే వారిని విజేత గా ప్రకటిస్తారు అభ్యర్థులు గెలుపుకు రీచ్ అయ్యేవరకు ఎలిమినేషన్ పద్ధతిన కౌంటింగ్ ఉంటుంది మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తేలక పోతే రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు ఇందుకు దాదాపు మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది కౌంటింగ్ గాను 96 టేబుల్స్ ఏర్పాటు చేసి 24 గంటలు ఓట్ల లెక్కింపు చేస్తారు షిప్టు ల వారీగా సిబ్బందిని నియామకం చేసి ఒక్కొక్క షిఫ్ట్ కు తొమ్మిది వందల మంది సిబ్బందిని నియమించారు విజేత తేలే వరకు లెక్కింపు జరుగుతుంది

## రణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ముకుంద రెడ్డి



**తరంగాలు- బొమ్మలరామారం**
పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మంగళవారం వెలువడిన నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిరెడ్డి ముకుందా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# రఘురాంరెడ్డిది ఆల్ టైం రికార్డు

-ఇంతటి మెజారిటీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటాం
-ఉభయ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణుల కృషి మరువలేనిది
-బీఆర్ఎస్ రాష్ట్రంలో బీజేపీకి బీ పార్టీ లా వ్యవహరించింది
-రెండు మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరగడం ఖాయం
-కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో రఘురాం రెడ్డి,మంత్రి పొంగులేటి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఖమ్మం లోక్ సభ ఎంపీగా రామ సహాయం రఘురాం రెడ్డి ని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.62లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మాట్లాడారు. 18 వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మంలోని ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుంచి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది సీట్లు అందించారని, హైదరాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారనీ తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయని అన్నారు.

**బీఆర్ ఎస్, బీజేపీ ది అంతర్గత ఒప్పందం**
రాష్ట్రం లో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను పెట్టి ఓట్లు బీజేపీకి పడేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందం తోనే 8 సీట్లు గెలవగలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

**ప్రజాస్వామ్యాన్ని బతికించుకుందాం**
ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమి కి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో దేశ రాజకీయలు మలుపు తిరుగుతాయి అని అన్నారు.ఒంటరిగానే కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న బీజేపీ వారి అహంకారానికి ప్రజలు పుల్ స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.

# మృతుడు ఉప్పల సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ






**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ళ గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పల ముత్యాలు తండ్రి ఉప్పల సాలయ్య 95 సంవత్సరాలు ఆదివారం రోజున (తేదీ:02-06-2024)మృతి చెందినారు. మృతుని కుటుంబ సభ్యులను మంగళవారం రోజు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పరామర్శించారు. సాలయ్య కుమారులు ఉప్పల ముత్యాలుకి వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని కల్పించారు. తెలంగాణ భూ పోరాటంలో సిపిఐ పార్టీకి సాలయ్య సహకారం అందించే వారని గుర్తు చేశారు.మృతుడు సాలయ్య కుమారులు కుటుంబ సభ్యులు అంకితభావంతో పార్టీలో కొనసాగుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగొని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడచంద్రయ్య, ఏషాల అశోక్,కల్లెం కృష్ణ,పాసి కంటి లక్ష్మీ నరసయ్య,సిపిఐ

# భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయోత్సవ ర్యాలీ





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల లెక్కింపు జరిగినది. ఈ లెక్కింపులో కాంగ్రెస్ పార్టీకి చెందిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సమీప ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ భువనగిరినియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పై రెండు లక్షల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. భువనగిరినియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ ఛీఫ్ విప్ బీర్లు ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరుల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయోత్సవ ర్యాలీని భారీగా నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి మునుగోడు ఎమ్మెల్యే కొమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యకి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గజమాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నా ఘన విజయానికి సహకరించిన జిల్లా నాయకులు మండల నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడతానని భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. భువనగిరి పట్టణంలోనిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి శ్రమించిన ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చీఫ్ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణ విజయానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి గడ్డపై మరో మారు కాంగ్రెస్ జెండా ఎగర వేసినందుకు భువనగిరి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ఎంపీ గా ఎన్నికైన బలరాం నాయక్ కి ధ్రువీకరణ పత్రం అందించిన రిటర్నింగ్ అధికారి



**మహబూబాబాద్ ,తరంగాలు న్యూస్**
మహబూబాబాద్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన పోరిక బలరాం నాయక్ కి ధ్రువీకరణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయం పై హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు





**తరంగాలు న్యూస్ తొర్రూర్**
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మూడో సారి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు చేయడం జరిగింది.బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద బాణాసంచాలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించడం చారిత్రాత్మక ఘట్టం అని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉంటుంది అని నమ్మి ప్రజలంతా బీజేపీ ని ఆదరించి మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని గెలిపించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై అబద్దాలు విష ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడిపి ప్రజలను మోసం చేసి ఓట్లేయించుకున్నదని, విపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలంతా మోడీ నాయకత్వం పట్ల విశ్వాసాన్ని చాటారు అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తారని తెలిపారు.బీజేపీ కి ఓటేసి ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శులు కొలుపుల శంకర్,రచ్చ కుమార్, కస్తూరి పులేందర్,అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, కొండ యాకన్న,నూకల నవీన్, శివసాయి, శ్రీనాథ్, శివ, సురేష్, హరీష్,ఉదయ్, నాగేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది

**-ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ వి పి గౌతం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లెక్కింపు కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధులు, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, లెక్కింపు పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో చేసిన ఏర్పాట్లతో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూంలు తెరవడం, కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంట వెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా



అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్లో చేపట్టారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ, వెంట వెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ, ఫలితాలు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో, పాలేరు 21 రౌండ్లు, వైరా 18 రౌండ్లు, మధిర 19 రౌండ్లు, సత్తుపల్లి 21 రౌండ్లు, అశ్వారావుపేట 13 రౌండ్లు, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ 18 రౌండ్లలో, పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డి కి పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 766929 ఓట్లు రాగా, రెండవ స్థానంలో నిలిచిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నామా నాగేశ్వరరావు కి 299082 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి 467847 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డికి పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో పని చేసిన అధికారులు, సిబ్బందిని రిటర్నింగ్ అధికారి అభినందించారు.

## డబ్బు ప్రభావం ఘోరంగా ఉన్నా ప్రేమ,అభిమానపు ఓట్లు నాకొచ్చాయి

**-బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**



ఖమ్మంలో కమల వికాసం అన్న లక్ష్యంతో బరిలోకి దిగిన బీజేపి తొలి పెద్ద అడుగు వేసినట్లు పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఓట్లు రావడం కోసం డబ్బు పంచి ప్రలోభాలకు గురిచేసే ప్రత్యర్థులను సమర్థంగా ఢీకొని 1.10 లక్షలకు పైగా ఓట్లు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ప్రేమ, అభిమానంతో పవిత్రమైన ఓటు వేసిన ఓటర్లకు, తన కోసం శ్రమించిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. మిత్రపక్షాలైన తెలుగుదేశం, జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేతలకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కౌంటింగ్ ముగిసిన అనంతరం, విజేత కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డికి తాండ్ర శుభాకాంక్షలు తెలిపారు.రెండు జిల్లాల అభివృద్ధికి చేయాల్సింది ఎంతో ఉంది. ప్రజల కోసం మేము ప్రకటించిన విజన్ డాక్యుమెంట్ అమలుచేసేందుకు మేము కృషి చేస్తాం. ఎంపికైన ఎంపీ కూడా ప్రజా శ్రేయస్సు కోసం ఆ దిశగా పనిచేసేలా చేసేందుకు మా వంతు ప్రయత్నం చేస్తాం,అని వినోద్ రావు చెప్పారు. ఈ ఎన్నికల్లో లభించిన ప్రజాదరణ ఇచ్చిన స్ఫూర్తితో, మరింత కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించేందుకు నడుంబిగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల పోరాటంలో బీజేపీ శ్రేణులు అడుగడుగునా ఇచ్చిన స్ఫూర్తి అద్భుతమైనదని, ఎవ్వరూ అధైర్యపడకుండా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని తాండ్ర వినోద రావు పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి

**-మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి**

**తరంగాలు- నెల్లికుదురు**



తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్ప రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించడం వల్ల హర్ష వ్యక్తం ప్రకటిస్తూ టపాసులు కాచే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడం కోసమే ఈ ప్రాంత ప్రజలు ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించారని మరియు ఈ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే అని సీఎం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై మహబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రజలు ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ పట్టణం కట్టారని అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డిని బొంద పెట్టడం ఖాయం

**తరంగాలు- నెల్లికుదురు**



వచ్చే ఎన్నికల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని బొంద పెట్టడం ఖాయమని రతిరం తండా ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ ఆ పార్టీ జిల్లా మండల నాయకులు నల్లనీ పాపారావు వద్ది భవాని ప్రసాద్ చందు రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మోదీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.

# గెలుపోటములు సహజం

**-గెలిచినా... ఓడినా .ప్రజల మధ్యే ఉంటా**
**-కన్న తల్లి ఎంత ఇష్టమో నియోజకవర్గ ప్రజలంటే అంతే ఇష్టం**
**-రఘురాంరెడ్డి కి అభినందనాలు**
**-బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
గెలిచినా...ఓడినా నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటానని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు.తనకు కన్న తల్లి ఎంత ఇష్టమో ..నా నియోజకవర్గ ప్రజలు కూడా అంతే ఇష్టమని చెప్పారు. గెలిస్తే పొంగిపోయేది లేదు ..ఓడితే కుంగేది లేదని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రశ్నించే గొంతుకగ ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం.. సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ప్రజల కనీస సదుపాయాల కోసం కొట్లాడతాని



చెప్పారు. ఎంపీ గా ప్రజా సేవే లక్ష్యంగా ఎలాంటి అవినీతి కి ఆస్కారం లేకుండా మచ్చ లేని వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేశారు.నాకు అన్ని విధాలా అండగా ఉండి, ముందుకు నడిపించిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు , తనకు ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలువుతున్నట్లు నామ పేర్కొన్నారు.తన బలం.. బలగం ధైర్యం..ప్రజలేనని, అదే లక్ష్యంతో ఇకముందు కూడా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిస్కారం.. సంక్షేమం కోసం శ్రమిస్తానాన్ని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా ప్రజలతోనే తన జీవితం అన్నారు . ఇక్కడే పుట్టాను ..ఇక్కడే పెరిగాను ..ఇక్కడే నా ప్రజల మధ్యనే ఉంటాను. .ఎల్లవేళల ప్రజల కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి.. ఏ సమస్య వచ్చినా తనను వ్యక్తిగతంగా కలిసి చెప్పు కోవచ్చని నామ తెలిపారు .తన జీవితం ప్రజాసేవకే అంకిత మని ప్రజా సేవ లోనే ఉంటానని నామ మరోమారు స్పష్టం చేశారు .తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని, గడప గడపకు సంక్షేమ పథకాలు చేర్చామని,ప్రతి వ్యక్తి ఏదో రూపంలో లబ్ది పొందేలా ప్రజారంజక పాలన అందించ గలిగామని అన్నారు..గెలిచిన రఘురాంరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-2007-2008 పదవ తరగతి బ్యాచ్ దాతర పల్లె**




**యాదగిరిగుట్ట తరంగాలు ప్రతినిధి**
యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, ఉపేందర్, జయ, మధుసూదన్, పాండురంగం, లింగయ్య, చంద్రయ్య, బిక్షపతి, భావన ఋషి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ధపల్లి కోటాలో "కాకా" వారసుడి గెలుపు

**-ఎంపీగా వంశీకృష్ణ ఎన్నికపట్ల హర్షం**

**జగిత్యాల తరంగాలు పృథ్వీ న్యూస్ :**
పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా యువనాయకులు గడ్డం వంశీకృష్ణ ఎన్నికకావడం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారాం, గాదే ప్రభాకర్, బుర్ర రమేష్, కనకయ్య, చల్ల తిరుపతి, గడ్డం నారాయణ, ధమ్మ లక్ష్మణ్ తదితరులు హర్షం ప్రకటించారు. పెద్ధపల్లి స్థానం నుండి కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ఇప్పుడు మనవడు వంశీకృష్ణలు మూడు తరాల వ్యక్తులు ఎంపీలుగా గెలవడం పెద్ధపల్లి గడ్డం వంశానికి కంచుకోటగా నిలిచిపోయిందని కిషన్ రెడ్డి



పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జగిత్యాల లో మాట్లాడుత "కాకా" వారసుడిగా ఎన్నికల్లో పోటీచేసి మొదటి సారి భారీ విజయాన్ని వంశీకృష్ణ సొంతం చేసుకోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ధపల్లి పార్లమెంట్ పరిధిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు ,కాంగ్రెసు పార్టీ శ్రేణులు మండు వేసవిలో ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించడం మూలంగా వంశీకృష్ణకు భారీ మెజార్టీ వచ్చిందని అన్నారు వంశీకృష్ణ గెలుపుతో పెద్ధపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి ఆవకాశాలు లభిస్తాయని దాంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఉమ్మడి.జిల్లాలో.గెలిచిన పార్లమెంట్ సభ్యులు. రఘువీర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డిలకు అభినందనలు

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**వలిగొండ జూన్ 4 తరంగాలు యాదాద్రి**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విజయం సాధించిన.. పార్లమెంటు సభ్యులు. కుందూరు రఘువీర్ రెడ్డి చామల. కిరణ్ కుమార్ రెడ్డి లకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ శుభాకాంక్షలు.అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి.జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గతంలో మాట ఇచ్చిన ప్రకారంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి వారు అధికారంలోకి రావడానికి ఉద్యమకారుల ఫోరం కృషి ఉన్నదని అందులో



భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి గెలుపులో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు ఎందుకంటే గత ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాల బలిదానాల వలన.అధికారంలోకి వచ్చి అలాంటి త్యాగాలని రోడ్డున పడేసి ఉద్యమకారుల ఉసురు తగిలి నామరూపాలు లేకుండా పోయిందని ఆయన అన్నారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు పక్క రాష్ట్రం ఝూర?ండ్లో ఉద్యమకారులను గుర్తించి గౌరవ వేతనం ఇస్తూ గౌరవిస్తున్నారని మన ప్రభుత్వం కూడా ఉద్యమకారులను గౌరవించాలని. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు

## మండుటెండల్లో పచ్చని తోరణాల బాటసారులని కనువిందు చేస్తున్న హరితహారం మొక్కలు



**తరంగాలు గంభీరావుపేట**
గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు నర్మాల మల్లు పల్లి లక్ష్మి పూర్ తండా గోరంటాల గజ సింగవరం తదితర గ్రామాల్లో హరితహారం కింద చూడ చక్కని మొక్కలను నాటడం జరిగింది వాటి సంరక్షణకు అప్పటి ఆయా గ్రామాల సర్పంచులు ప్రత్యేక కృషి చేయడం ద్వారా నేడు అవి రోడ్డుకు ఇరువైపులా పచ్చని తోరణాలు కట్టినట్టు చల్లని నీడని అందిస్తూ ఒక్కో రకమైన చెట్టు ఒక్కోరకమైన పువ్వులు పూస్తూ హట్టి రహదారుల గుండా వెళుతున్న జనాలకు బెంగళూరు సిమ్లా లాంటి అనుభూతి కలుగుతుందని ప్రజలు ఆనందమయం వ్యక్తం చేస్తా ఉన్నారు ఇంకా మిగతా గ్రామాలు కూడా ఇదేవిధంగా స్ఫూర్తిని తీసుకొని వేరువేగా చెట్లను నాటవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు

## నైతిక విజయం కాంగ్రెస్ దే...

**-బీ అర్ ఎస్, బీజేపీ కుమ్మక్కై బీసీ బిడ్డ పై కుట్ర చేశాయి**
**-కాంగ్రెస్ కి ఓటేసిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటా నీలం మధు**


**మెదక్ తరంగాలు**
మెదక్ పార్లమెంటు ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందినా! నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఫలితాలు అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు. రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు



అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ లతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను కుటుంబ సభ్యుడిలా ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఓడినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## అంటువ్యాధుల ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఆరోగ్య మందిర్ ను విజిట్ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**



**జగిత్యాల తరంగాలు న్యూస్ :**
జగిత్యాల జిల్లాలోని తిప్పన్నపేట ఆరోగ్య మందిర్ ను జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న పరిస్థితుల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని శ్రీనివాస్ సూచించారు గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా ప్రజలు అంటువ్యాధులు దరిచేరకుండా నడుచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి కోరారు. తిప్పన్నపేట ఆరోగ్యమందిర్ లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఏ ఎన్ ఎం, ఆశలను ఆడిగితేలుసుకున్నారు కార్యక్రమంలో హెల్త్ స్వాతి, పడాల మమత, లావణ్య, ఆశాలు రజిత, భార్గవి, నవిత, నవ్య జమున తదితరులున్నారు.

## భారీ మెజార్టీతో మల్కాజ్గిరి ఎంపీగా ఈటల రాజేందర్ విజయం





**-ఘనంగా గడ్డిఅన్నారం బీజేపీ కార్యకర్తలు సంబరాలు**

**ఎల్బీనగర్ తరంగాలు.**
మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ లో ఘనంగా సంబరాలు కార్యకర్తలతో జరుపుకున్నారు. ఈ గెలుపులో గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి జెండా ఎగరడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడ్డ గడ్డిఅన్నారం డివిజన్ క్లస్టర్ ఇంచార్జిలకు, బూత్ అధ్యక్షులకు, రాష్ట్రీయ స్వయంసేవక్ సాంగ్, బీజేపీ కార్యకర్తలకు, మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ఈటల అభిమానులకు, బిజెపి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిలుకూరి రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుబ్బా రెడ్డి, మురళి, కేశవ్ నాయక్ మరియు బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, బొమ్మరాజు సందీప్, శివ రామ్, బద్దం వివేకానంద రెడ్డి, శ్రీనివాస్ చారీ, వెంకట్ రెడ్డి, రవి కుమార్, చిలకూరి మధుసూదన్, ధనరాజ్, అనిల్, రఘునందన్ జోషి, శశాంక్ నాయుడు, టీంకు, గిరీష్, హరీష్, శరత్, వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.విజయం.

**-సంబరాలలో బి జె పి శ్రేణులు.**
**- కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్**

**రాజేంద్ర నగర్ తరంగాలు**
17వ లోక్ సభ ఎన్నికల ఫలితాలలో చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి 1లక్ష 72897వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు ఈ సందర్భంగా



రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ జిల్లా ఎస్ సి మూర్చ ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఎస్ సి మూర్చ కార్యవర్గ సభ్యులు రవీందర్. ఆర్ పవణ్ రాజ్ డివిజన్ ఎస్ సి మూర్చ అధ్యక్షుడు మల్లేష్ ప్రధాన కార్యదర్శి ఈ వేణు రఘుమా రెడ్డి స్వామి పెంటయ్య. లక్ష్మీ నారాయణ. అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి గా డాక్టరు మల్లు రవి గెలుపు





**నాగర్ కర్నూల్: తరంగాలు.**
నాగర్ కర్నూల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం సాధించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని మార్కెట్ యాడ్ లో ఎంపి కౌటింగ్ నిర్వహించారు. మంగళ వారం ఉదయం. 8 గంటలకు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్ కౌటింం ప్రారంభించారు. 22 రౌండ్ లలో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పై ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ముగిసే సరికి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి మొత్తం 94,414 ఓట్లతో గెలుపు. కాంగ్రెస్ (మల్లు రవి) - 4,65,072, బిజెపి (భరత్ ప్రసాద్)- 3,70,658, బీఆర్ఎస్ (ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్)- 3,21,343, మల్లు రవి గతంలో 1991, 1998లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపి గా గెలుపొందిన మల్లు రవి మాట్లడుతూ నాకు అవకాశం కల్పించిన, ఓటు వేసి గెలిపించిన ప్రతి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, విద్యావేత్తలకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.

## గడ్డంకు శుభాకాంక్షలు తెలిపిన దండు



**తరంగాలు.-మల్హర్ రావు**
పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడిన నేపధ్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఎన్నికల కౌటింగ్ కేంద్రం జెఎన్టీయూ కాలేజి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో ఆర్టీసీ కాంట్రాక్టు డ్రైవర్ రియాజ్ మృతి



**తరంగాలు. తాడ్వాయి**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కాంట్రాక్టు డ్రైవర్ ఎస్ కె రియాజ్ (45) మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు మరణించిన సంఘటన అందరినీ కలిసివేసింది. రంజాన్ పండుగకు ముందు ఆర్టీసీ డ్రైవర్ రియాజ్ పండుగ ఖర్చుల నిమిత్తం డబల్ డ్యూటీ చేశాడు. గతంలో కొద్దిగా అనారోగ్యంగా ఉన్న వ్యక్తి డబల్ డ్యూటీ చేయడంతో ఇంకా అనారోగ్యంగా మారాడు. భార్య ఆయనను ఐదు రోజుల క్రితం ఎంజీఎం హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. వైద్యం పొందుతూ రియాజ్ మంగళవారం తెల్లవారుజామున మూడు గంటలకు మృతి చెందాడు. ఈ సంఘటనతో కాటాపూర్, నర్సాపూర్ (పిఏ), దాని పరిసర గ్రామాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. రియాజ్ క్లాస్మేట్స్, బంధువులు, వివిధ గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు, దహన సంస్కారాలకు హాజరై కన్నీటి పర్యంతమయ్యారు. రియాజ్ పేద కుటుంబం కాబట్టి వారి కుటుంబానికి ఆర్టీసీ అధికారులు న్యాయం చేయాలని గ్రామస్తులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మైనార్టీ సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరం.



**ఎల్బీనగర్ తరంగాలు.**
అమ్మ ఫౌండేషన్ రూపాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో. శారద నగర్ గడ్డి అన్నారం కామినేని హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపు. ఫౌండేషన్ నిర్వాహకులు చైర్మన్ నాగమల్ల అనిల్ కుమార్ అరుణ. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. బీపీ షుగర్ టెస్ట్ లు దాదాపు 100 మంది వరకు నిర్వహించారు. వారికి ఫ్రీగా టెస్టులు నిర్వహించి మందులు అందజేశారు. కామినేని డాక్టర్స్ తేజ శ్రామిణి. డాక్టర్ దీక్ష. సిస్టర్స్ .సరిత. రేణుక .శోభ.. మరియు ఆదిత్య మెసేజ్ మాన్యం ఎడ్ల చంద్రశేఖర్ రుచికరమైన భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగమల్ల అనిల్ కుమార్. అరుణ .మార్కెటింగ్ దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి లో తెలుగుదేశం పార్టీ సంబరాలు



**యాదగిరిగుట్ట తరంగాలు.**
యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి పాదాల సన్నిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గెలుపొందిన సందర్భంగా, అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి పాదాల దగ్గర పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి టపాకాయలు కాల్చి సీట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాల్నరసి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు తెలుగుదేశం పార్టీని స్వాగతించినందుకు కృతజ్ఞతలు అన్నారు. మార్పు కోసం తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు కోరుకున్నారని, గత ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఏర్పాటు చేశారని, మళ్లీ ఐదేళ్ల తర్వాత తెలుగుదేశం పార్టీని స్వాగతించారని వారికి కృతజ్ఞతలు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఎన్నికైన సందర్భంగా వారికి కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుండు భాస్కర్, పట్టణ కార్యదర్శి కళ్యాణ్, బాబురావు గౌడ్, చిత్తర్ల శ్రీనివాస్, కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## సభాపతికి జన్మదిన శుభాకాంక్షలు



**వికారాబాద్ తరంగాలు.**
తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కూమార్ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మగ్రి లక్ష్మా రెడ్డి, సెవాదల్ స్టెట్ సెక్రెటరి మగ్రి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మశీదు రాజెంద్ర గౌడ్, దీదని రత్నం, బట్టు యాదయ్య, చింతలగట్టు రాములు, పొచయ్య, రాములు, మొహన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘనవిజయం



**ఎల్బీనగర్ తరంగాలు.**
మల్కాజ్గిరి బిజెపి పార్టీ ఎం.పీగా భారీ మెజారిటీతో . ఈటల రాజేందర్ ఘనవిజయం సాధించిన శుభ సందర్భంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి . ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని %ాఖణ% నగర్ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ మెజారిటీతో ఈటల రాజేందర్ ని గెలిపించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని మరియు ఈటల రాజేందర్ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడి, కృషి చేసిన ప్రతి నాయకులకు,కార్యకర్తలకు మరియు ప్రజలకు,కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులకు,అభిమానులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ,పార్టీ డివిజన్ అధ్యక్షులు నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త పాలన పోయి.. చంద్రన్న పాలన వచ్చింది



**తరంగాలు. పెద్దవంగర**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ చెత్త పాలన పోయి చంద్రన్న పాలన వచ్చిందని టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి అన్నారు. 2024 ఎన్నికల్లో ఏపీ లోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. గురువారం మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అందించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

### -సంతోషంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



**నూతనకల్ తరంగాలు.**
భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనకల్ మండలంలో మంగళవారం సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై బాణాసంచా కాల్చారు. కేకులు కట్ చేసి ఆనందాన్ని అందరూ పంచుకున్నారు. ఈ సందర్భంగా నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలవడానికి సహకరించిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తొలిసారిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటులో అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మహేష్ ,కేశవ చారి, బత్తిని వెంకటేష్, బండపల్లి లింగయ్య, గంగారెడ్డి, ఉప్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో నాకు తెలుసు

## రాశి ఖన్నా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ఆదాల భామ రాశి ఖన్నా వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. హిట్లు, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. బడా సినిమాలకోసం ఎదురుచూడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటుంది ఓఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయమైన ఈ అమ్మడు. తక్కువ సమయంలోనే ఎక్కువ క్రేజ్ సొంతం చేసుకుంది. మీడియం రేంజ్ హీరోలందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసి పేక్షకులను మెప్పించింది. ఇటీవలే ఈ అమ్మడు బాక్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో తమన్నా , రాశి కలిసి నటించారు. ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది అరణ్మణై 4 చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాశి ఖన్నా మాట్లాడుతూ ఆస్కతికర కామెంట్స్ చేసింది. తాను తెలుగు, తమిళ్ భాషలను అర్థం చేసుకుంటాను.. మాట్లాడతాను అని తెలిపింది రాశి ఖన్నా. అలాగే భాష అర్థం అయితే ప్రేక్షకులకు దగ్గరవ్వవచ్చని అంటుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళం భాషలను అర్థం




# కంగువా తరవాత పూజాతో సూర్య మరో సినిమా

త్వరలో 'కంగువా'తో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు తమిళ కథానాయకుడు సూర్య. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్న ఆయన.. తన 44వ చిత్రం కోసం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజుతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. పూజా హెగ్డే కథానాయిక. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. 'లైట్స్, కెమెరా, యాక్షన్.. 'సూర్య 44' ప్రయాణం ప్రారంభమైంద'ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో సూర్య సరికొత్త లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. లవ్ అండ్ వార్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుంది. జోజు జార్జ్, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# అవును నేను రిలేషన్‌లో ఉన్నా.. ఎవరితో అంటే?

తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా? రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్‌లోనే ఉన్నా' అని సూటిగా సమాధానమిచ్చేసింది. 'ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబోయేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.




# మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నా:


పూజా హెగ్డే



మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసింది భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఇకపై మరింత కష్టపడతానంటున్న సమంత





నటిగా దక్షిణాదిలోని అగ్రతారల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు సమంత. ఇటీవలే ఆమె మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఐఎండీబీ ఇటీవలే 'గత దశాబ్దంలో ఎక్కువ మంది చూసిన భారతీయ సెలబ్రిటీల జాబితా'పై సర్వే నిర్వహించింది. ఇందులో సమంతకు 13వ స్థానం లభించింది. ఈ విషయంపై ఆమె స్పందించారు. 'నటిగా ఇలాంటి గుర్తింపు తెచ్చుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది నా కృషికి, అదృష్టానికి తగిన ప్రతిఫలం. ఇండస్ట్రీలో ఇన్నేళ్లు ఎలా గడిచాయో తెలియట్లేదు. కెరీర్‌ను ఇప్పుడిప్పుడే మొదలుపెడ్తున్నట్టు ఉంది. వరుస సినిమాల్లో నటించేందుకు అద్భుతమైన పాత్రలు వస్తున్నాయి. ఇకపై తాను నటించే ప్రతీ సినిమాలో అభిమానుల కోసం రెట్టింపు కష్టపడతా' అని చెప్పారు. కాగా, ఈ జాబితాలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెళి అగ్రస్థానంలో నిలువగా.. షారుక్ ఖాన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, ఆలియా భట్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. దక్షిణాది నుంచి తమన్నా, నయనతార 16, 18వ స్థానంలో నిలిచారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**